నల్లగొండకు తరలిన గులాబీ సైన్యం..

కొల్లాపూర్ నుంచి నల్లగొండ బీఆర్ఎస్ సభకు వెళ్తున్న గులాబీ శ్రేణులు

కొల్లాపూర్, ఫిబ్రవరి 13: ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రులు తలా, తోకలేని మాటలు మాట్లాడుతూ ప్రజ లను మోసం చేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి అన్నారు. మంగళవారం నల్లగొండ బహిరంగ సభకు కొల్లాపూర్ నియోజకవర్గం నుంచి గులాబీ శ్రేణులు,రైతులు ప్రత్యేక బస్సుల్లో తరలివెళ్లారు. ఈ సందర్భంగా హర్షవర్ధన్‌రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయ కుడు రంగినేని అభిలాశ్‌రావు మాట్లా డుతూ ప్రజలు కాంగ్రెస్‌కు అధికారం ఇస్తే కృష్ణానది ప్రాజెక్టులను వారు కేంద్ర ప్రభుత్వం ఆదీనంలోని కేఆర్ ఎంబీకి అప్పగించారన్నారు. ప్రాజెక్టులను కేఆర్ ఎంబీకి అప్పగించడం వల్ల ఉమ్మడి పాల మూరు జిల్లా రైతాంగం సాగు నీటికి కట కట తప్పదన్నారు. ఆనాలోచితమైన నిర్ణయాలను రేవంత్‌రెడ్డి ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకొని తెలంగాణ సమాజానికి క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు. సభకు తరలివెళ్లిన వారిలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు, మాజీ జెడ్పీటీసీ కాటం జంబులయ్య, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రామచం దర్‌యాదవ్ఉ న్నారు.

వెల్దండ నుంచి...

వెల్దండ, ఫిబ్రవరి 13 : సీఎం రేవం త్‌రెడ్డి కృష్ణానది జలాల హక్కులను కేంద్రానికి కట్టబెట్టి రైతులకు అన్యాయ చేయడాన్ని నిరసిస్తూ బీఆర్ఎస్ పార్టీ చేపట్టిన నిరసన సభకు మం డలం నుంచి పార్టీ నాయకులు నల్లగొండ సభ కు భారీగా తరలివెళ్లారు. కాంగ్రెస్ ప్రభు త్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేసి వాహనాల్లో తరలివెళ్లారు. ఈ సంద ర్భంగా మాజీ ఎంపీపీ పుట్టారాంరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రైతాంగానికి రేవంత్‌రెడ్డి అన్యాయం చేస్తున్నాడన్నా రు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ రైతుల సం క్షేమం కోసం జలాలను కాపాడు కుంటూ వస్తే, ప్రస్తుత సీఎం రైతులను మోసం చేసి నదీ జ లాలను కేంద్రానికి కట్టబెట్టిందన్నారు.కార్యక్రమం లో సింగి ల్‌విండో డైరెక్టర్ శేఖర్, నాయకులు చల్లా మధుసూదన్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ హ న్మంతునాయక్, మత్స్యశాఖ డైరెక్టర్ వెంకట య్య, మాజీఉపసర్పంచ్ నిరం జన్, నర్సింహ ఉన్నారు.

కృష్ణా జలాల కోసం ఉద్యమిస్తాం
- **మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి**

తిమ్మాజిపేట, ఫిబ్రవరి 13 : కృష్ణా జలాల పరిరక్షణ కోసం పోరాటం చేస్తా మని మాజీ ఎ మ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి అన్నారు. మంగళవారం అన్ని గ్రామాల కు చెందిన బీఆర్ఎస్ శ్రేణులు సుమారు 50 వాహనాల్లో నల్లగొండ సభకు తరలి వెళ్లారు. మండల కేంద్రంలో వా హన శ్రేణిని మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రె డ్డి జెండాఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కొట్లాడి సాధించుకున్న కేసీఆర్ ప్రభుత్వం పదే ళ్లలో దేశంలో అగ్రభాగాన నిలిపింద న్నారు. తెలంగాణ హక్కులను ఎవ్వరికీ ఇవ్వలేదని, ఇప్పుడు ఇవ్వకుండా అడ్డు కుంటామన్నారు.కార్యక్రమంలో బీఆర్ ఎస్ మండల అధ్యక్షుడు జోగు ప్రదీప్, ఎంపీపీ రవీంద్రనాథ్‌రెడ్డి, వేణుగోపాల్ గౌడ్, స్వామి ఉన్నారు.

కల్వకుర్తి నుంచి...

కల్వకుర్తి, కల్వకుర్తి రూరల్ ఫిబ్రవరి 13 : కృష్ణానదిపై ఉన్న సాగునీటి ప్రాజె క్టులను కాంగ్రెస్ ప్రభుత్వం కృష్ణా రివర్ మెనేజ్‌మెంట్ బోర్డుకు అప్పగిస్తూ ప్రజల హక్కులను కాలరాయడాన్ని నిర సిస్తూ నల్గొండలో బీఆర్ఎస్ ఆధ్వ ర్యంలో ఏర్పాటు చేసిన సభకు కల్వకుర్తి నుంచి మంగళవారం బీఆర్ఎస్ శ్రేణులు పెద్దసంఖ్యలో తరలివెళ్లారుమున్సిపల్ చైర్మన్ ఎడ్మసత్యం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వాహనాల్లోతరలివె ళ్లారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు విజయ్‌గౌడ్, శ్రీనివాసరావు, ఈశ్వరయ్య, జంగయ్య ఉన్నారు.

బిజినేపల్లి నుంచి

బిజినేపల్లి, ఫిబ్రవరి 13: మండలం లోని వి విధ గ్రామాల నుంచి బీఆర్ ఎస్ శ్రేణులు పెద్ద ఎత్తున నల్లగొండ బహిరం గ సభకు తరలి వెళ్లారు. కార్య క్రమంలో ఆయా గ్రామాల బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నాగర్‌కర్నూల్ నుంచి

నాగర్‌కర్నూల్, ఫిబ్రవరి 13: నల్ల గొండ జి ల్లాలో మంగళవారం నిర్వహిం చిన బహిరంగసభకు నాగర్‌కర్నూల్ పట్టణం నుంచి బీఆర్ఎ స్ శ్రేణులు ప్రత్యేక వాహనాల్లో భారీ సం ఖ్య లో తరలివెళ్లారు. సభకు వెళ్లిన వారిలో నా యకులు సురేందర్, భాస్కర్‌గౌడ్, తిరు మల్‌యాదవ్, గంగాధర్ ఉన్నారు.

తాడూర్ నుంచి..

తాడూరు, ఫిబ్రవరి 13 : నల్లగొం డలో మంగళవారం నిర్వహించిన బీఆర్ ఎస్ భారీ బహిరంగ సభకు మండలం లోని ఆయా గ్రా మాల నుంచి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు,ప్రజాప్రతిని ధులు బస్సులు, కార్లలో భా రీ సంఖ్యలో తరలివెళ్లినట్లు బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు యార రమేశ్ తెలి పారు. వెళ్లిన వారిలో ఎంపీపీ శ్రీదేవి, వైస్ ఎంపీపీ శివలీల, సింగిల్ విండో చైర్మన్ సమ్మద్‌పాషా, ఉపాధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, నాయకులు రమణ, తిరుప తిరెడ్డి కార్యకర్తలు ఉన్నారు.

చారకొండ నుంచి..

చారకొండ, ఫిబ్రవరి 13 : ప్రాజెక్టు లను కృష్ణా నది యాజమాన్య బోర్డు(కే ఆర్ఎంబీ)కు రాష్ట్ర ప్రభుత్వం అప్పగి స్తున్న నేపథ్యంలో నల్లగొండలో మంగ శవారం నిర్వహించిన బీఆర్ఎస్ భారీ బహిరంగ సభకు చారకొండ, సిరుసన గండ్ల, తిమ్మాయిపల్లి, తుర్కలపల్లి, శాంతిగూడెం, జూపల్లి తదితర గ్రామాల నుంచి బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రవీందర్ ఆధ్వర్యంలో కార్యకర్తలు ప్రత్యేక బస్సులు, ఇతర వాహనాల్లో భారీగా తరలివెళ్లారు.

వంగూరు నుంచి..

వంగూరు, ఫిబ్రవరి 13 : కృష్ణానదిపై ఉన్న ప్రాజెక్టులను కాంగ్రెస్ కేంద్రానికి అప్పగించడం వ్యతిరేకిస్తూ నల్లగొండలో జరిగిన బీఆర్ఎస్ బహిరంగ సభకు మంగళవారం మండలం నుంచి పెద్దఎ త్తున బీఆర్ఎస్ శ్రేణులు తరలివెళ్లారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో వివిధ గ్రామాల నుంచి పెద్ద ఎత్తున వెళ్లారు. నేతలు గణేశ్‌రావు, అంజి, హమీద్ పాల్గొన్నారు.

తరలిన బీఆర్ఎస్ నాయకులు

ఊర్కొండ, ఫిబ్రవరి 13 : మండలం నుంచి నల్లగొండ సభకు బీఆర్ఎస్ నాయకులు తరలివెళ్లారు. కార్యక్రమం లో మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు వీ రారెడ్డి, నాయకులు జంగయ్య, కోఆప్షన్ కలీంపాషా ఆధ్వర్యం లో తరలివెళ్లారు.

పెద్దకొత్తపల్లిలో..

పెద్దకొత్తపల్లి, ఫిబ్రవరి 13: మండలం నుంచి భారీ సంఖ్య లో ఆర్టీసీ బస్సులో బీఆర్ఎస్ శ్రేణులు నల్లగొండ బహిరంగ సభకు తరలి వెళ్లారు. వెళ్లిన వారిలో బీఆర్ఎస్ మండల నాయకులు, కార్యకర్తలు, రైతులు ఉన్నారు.

పెంట్లవెల్లిలో..

పెంట్లవెల్లి, ఫిబ్రవరి 13: నల్లగొం డలో నిర్వహించనున్న బహిరంగా సభకు మండలం నుంచి బీఆర్ఎస్ శ్రేణులు అధిక సంఖ్యలో తరలివెళ్లారు. తరలి వెళ్లిన వారిలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోతుల వెంకటేశ్వర్లు, సీని యర్ నాయకులు రాజేశ్, సురేందర్ గౌడ్, జిల్లా కోఆప్షన్ సభ్యుడు మతీన్, సింగల్ విండో చైర్మన్ విజయరామా రావు, కొల్లాపూర్ మార్కెట్‌కమిటీ డైరె క్టర్లు రఫీ,రామకృష్ణ, మండల కోఆప్షన్ సభ్యుడు అబ్దుల్లా, వివిధ గ్రామాల బీఆ ర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్ర తినిధులు ఉన్నారు.

ఉప్పునుంతలలో..

ఉప్పునుంతల, ఫిబ్రవరి 13: నల్ల గొండ బహిరంగ సభకు ఉప్పునుంతల మండలం నుంచి బీఆర్ఎస్ నాయకులు బస్సుల్లో భారీ సంఖ్యలో తరలివెళ్లారు. సభకు వెళ్లిన వారిలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రవీందర్‌రావు, నాయకులు బాలునాయక్, మల్లేశ్ , కృష్ణయ్య, ఎల్ల య్యయాదవ్, మల్లయ్య, గోపాల్, శ్రీను, బాలస్వామి తదితరులున్నారు.

లింగాలలో..

లింగాల, ఫిబ్రవరి 13: మండలం లోని నలుమూలల నుంచి బీఆర్ఎస్ శ్రేణులు , ప్రజాప్రతినిధులు బహిరంగ సభకు భారీగా తరలి వెళ్లారు. ముందుగా ఆయా గ్రామాల్లో ర్యాలీలు నిర్వహించి ప్రత్యేక వాహనంలో నల్గొండ సభకు తరలి వెళ్లారు. ర్యాలీలో పద్మశ్రీ అవార్డు గ్రహీత కిన్నెర మొగులయ్య పాల్గొ న్నారు. సభకు తరలి వెళ్లిన వారిలో మాజీ ఉపసర్పంచ్ పర్వతాలు, శ్రీహరి, రాము, పరమేశ్వర్, సురేశ్, ఆంజనే యులు, భాస్కర్ ఉన్నారు.

చారకొండ : తిమ్మాయిపల్లి నుంచి సభకువెళ్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

కల్వకుర్తి నుంచి సభకు తరలుతున్న బీఆర్ఎస్ శ్రేణులు

బిజినేపల్లి నుంచి నల్లగొండకువెళ్తున్నబీఆ ర్ఎస్ శ్రేణులు

వెల్దండను ంచిస భకుత రలివెళ్తున్నబీఆ ర్ఎస్‌నా యకులు

పెంట్లవెల్లి: నల్లగొండ సభకు తరలి వెళ్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

లింగాల: అప్పాయిపల్లి నుంచి సభకు తరలి వెళ్లిన బీఆర్ఎస్ శ్రేణులు

ఉప్పునుంతల నుంచి వెళుతున్న బీఆర్ఎస్ నాయకులు

తాడూరును ంచిస భకుత రలివెళ్తున్న నాయకులు

సీసీ రోడ్లకు నిధులు మంజూరు

చారకొండ, ఫిబ్రవరి 13 : ఉపాధిహామీ పథకం నిధులు రూ.కోటి 5లక్షలు మంజూరై నట్లు డీసీసీ ఉపాధ్యక్షుడు వెంకటయ్యయా దవ్ మంగళవారం ప్రకటనలో పేర్కొన్నారు. రోడ్లకు ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి, జెడ్పీ వైస్‌చైర్మన్ బాలాజీసింగ్ సహకారంతో సీసీ రోడ్లకు నిధులు మంజూరయ్యాయని చెప్పారు

సింగోటం రామన్న హత్యపై సమగ్ర విచారణ చేపట్టాలి

- **బీజేపీ జాతీయ కార్యవర్గసభ్యుడు ఈటల రాజేందర్**

కొల్లాపూర్, ఫిబ్రవరి 13: హైదరాబాద్‌లో జరిగిన బీజేపీ నాయకుడు సింగోటం రామన్న హత్య ఘటనపై పోలీసులు అన్ని కోణాల నుంచి సమగ్ర విచారణ జరిపించాలని బీజేపీ జాతీయ కార్యవర్గసభ్యుడు,మా జీ మంత్రి ఈటల రాజేందర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళ వారం ఆయన బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఎల్లేని సుధాకర్‌రావుతో కలిసి సింగోటంలో రామన్న కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా మాట్లా డుతూ సేవాగుణం గల రామన్న హత్య వెనుక రాజకీయ కోణం ఏమై నా ఉం దా అనేదానిపై పోలీసులు సమగ్ర విచా రణ చేపట్టి నిందితులను కఠినంగా శిక్షించాలని డి మాండ్ చేశారు. వారి వెంట బీజేపీ రాష్ట్ర నా యకుడు తల్లోజు ఆచారి, నాయకులు సాయికృష్ణ గౌడ్, శేఖర్‌గౌ డ్ తదితరులు ఉన్నారు.

బహిరంగ ప్రకటన

తేది: 13-02-2024

ఇందుమూలముగా సమస్త ప్రజలకు నా క్లయింటు తరపున జారీ చేయు బహిరంగ ప్రకటన యేమనగా, నాగర్‌కర్నూల్ జిల్లా తాడూరు మండలము, చెర్లఇటిక్యాల్ గ్రామము మరియు శివారులోని సర్వే నెం.42 యందు బిస్తీర్ణము ఎ.1-00 గుం, సర్వే నెం 42/2ఎ/2 యందు బిస్తీర్ణము ఎ.1-00 గుం॥ మరియు సర్వే నెం. 42/1/1 యందు బిస్తీర్ణము ఎ.02-00 గుంటల చొప్పున మొత్తము భూబిస్తీర్ణము ఎ.04-00గుంటల భూమిని భూయజమాని అయిన శ్రీమతి కొండ సుజాత భర్త క్రిష్ణయ్య నివాసము ఇంటి నెం. 2-116/12, గొల్లబీధి, హన్వాడ గ్రామము మరియు మండలము, మహబూబ్‌నగర్ జిల్లా గారి దగ్గర నా క్లయింటు కొనుటకు నిర్ణయించుకొని యజమానికి బయానా చెల్లించి భూ విక్రయ అగ్రిమెంటు పొందియుండిరి. కావున పై కనబరచిన భూమి విషయములో ఎవరికైనను ఎటువంటి అధికారములు, హక్కులు, ఆక్షేపణలు ఉన్న యెడల వాటికి సంబంధించిన పత్రాలతో యుక్తముగా ఈ ప్రకటన వెలుబడిన నాటి నుండి (7) రోజులలోపు తమ ఆక్షేపణలను క్రింద కనబరచిన చిరునామాకు తెలియజేయవలెను. నిర్ణయించిన కాలవ్యవధి తర్వాత వచ్చే ఆక్షేపణలను పరిగణనలోనికి తీసుకొనబడవు. అందుకు వారే బాధ్యత వహించవలసి యుండును ఆక్షేపణలు కాలవ్యవధిలో రాని యెడల ఇట్టి భూమిపై ఎటువంటి ఆక్షేపణలు లేనట్టుగా భావించి కాలవ్యవధి అయిన వెంటనే నా క్లయింటు పై చూయించిన భూమిని తన పేర రిజిస్ట్రేషన్ చేసుకొనగలడు.

హద్దులు:- తూర్పు : రోడ్డు పడమర : పాండు మరియు నాగిరెడ్డి గార్ల భూమి
ఉత్తరం : రామకృష్ణ మరియు పరుషరామ్ గార్ల భూమి, దక్షిణము : ఎల్లారెడ్డి గారి భూమి

GOPAL JHAWAR, Advocate, # 30-141, Venkateshwara Colony, Jadcherla-509301, Mahabubnagar Dist. Cell : 9291211196

ఇసుక అక్రమ రవాణానుఅరి కట్టాలి

- **కలెక్టర్ ఉదయ్‌కుమార్**

నాగర్‌కర్నూల్, ఫిబ్రవరి 13: జిల్లాలో ఇసుక అక్రమ రవాణాను అరికట్టేందుకు తగిన చర్యలు తీసుకోవాలని పోలీస్, రెవెన్యూ, మైనింగ్, పంచాయతీరాజ్ శాఖల అధికారులను కలెక్టర్ ఉదయ్‌కుమార్ ఆదేశిం చారు. మంగళవారం జిల్లా సమీకృత కార్యా లయ సముదాయంలోని కలెక్టర్ సమావేశ భవనంలో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లా ప్రజలకు కావాల్సిన ఇసుక రీచ్‌లు అందుబాటులో ఉన్నాయని, కొత్త రీచ్‌లను ప్రజల అవసరాల రీత్యా అందుబాటులోకి తీసుకురావాలన్నారు. ప్రజలకు ఇసుక కొరత లేకుండా చూడాలని ఆయా శాఖాధికారులను ఆదేశించారు. జిల్లాలో అక్రమ ఇసుక రవాణా జరగకుండా అరికట్టాల్సిన బాధ్యత పోలీస్ శాఖదేనన్నారు. ఇసుకను అక్రమంగా తర లించే ట్రాక్టర్లు, టిప్పర్లను సీజ్ చేసి వాహన యజమానులపై కేసు నమోదు చేయాలని ఆదేశించారు. అక్రమంగా ఇసుకను తరలించే వాహనాలను గుర్తించి పోలీసు, రెవెన్యూ అధి కారులకు సమాచారం అందించాలని ప్రజ లను కోరారు. ప్రభుత్వం నిర్దేశించిన ఇసుక పాలసీని సమర్థవంతంగా అమలు చేయా లని, క్షేత్రస్థాయిలో సంబంధిత శాఖల అధికా రులు సమన్వయంతో పనిచేయాలని సూచిం చారు. ఈ సంర్భంగా మైనింగ్ శాఖ అధికా రుల నుంచి ఇప్పటి వరకు జిల్లాలోని రీచ్‌ల నుంచి తీసిన ఇసుక, బ్యాలెన్స్ తదితర వివ రాలను అడిగి తెలుసుకున్నారు. ఇసుక తర లింపునకు సంబంధించిన రికార్డులను ఎప్ప టికప్పుడు అందజేయాలని ఆదేశించారు. ఇసుక తరలించే వాహనాలన రసీదులను క్షుణ్ణంగా పరిశీలించాలని, ఓవర్ లోడ్‌తో వెళ్లే టిప్పర్లను గుర్తించి చర్యలు తీసుకోవాలని అధి కారులను ఆదేశించారు. సమావేశంలో అద నపు కలెక్టర్ సీతారామారావు, మైనింగ్ ఏడీ సాంబశివరావు, డీఎస్పీలు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్నకలె క్టర్ఉ దయ్‌కుమార్

పెండింగ్ వేతనాలు చెల్లించాలి

నాగర్‌కర్నూల్‌లో ఏవోకు వినతి ఇస్తున్న కార్మికులు

నాగర్‌కర్నూల్, ఫిబ్రవరి 13: పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే చెల్లించాలంటూ మంగళవారం సీఐటీయూ ఆధ్వర్యంలో కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు కలెక్ట రేట్‌లో వినతిపత్రం అందజేశారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ కలెక్టర్ కార్యా లయంలో పనిచేస్తున్న కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ సిబ్బందికి నెలల తరబడి వేతనాలు చెల్లించకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. ఇప్పటి కైనాప్రభుత్వం స్పందించి పెండింగ్ వేతనాలను చెల్లించా లని కోరారు. అనంతరం డిమా ండ్ల తో కూడిన వినతిపత్రాన్ని కలెక్టరేట్ ఏవోకు అందజేశారు.

పెంట్లవెల్లిలో..

పెంట్లవెల్లి, ఫిబ్రవరి13 : ఉపాధి హామీ పథకంలో పని చేసిన కూలీలకు పెండింగ్ డబ్బులు ప్రభుత్వం వెంటనే చెలిం చాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఈశ్వర్ డిమాండ్ చేశారు. గోప్లాపురంలో మంగళవారం ఆయన మాట్లాడుతూ 6గ్యారెంటీల పేరుతో ప్రజలను మభ్యపెట్టి గద్దె నెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం చివరకు కూలీలకు డబ్బులు ఇవ్వలేని పరిస్థితిలో ఉందన్నారు.

నేటి నుంచి బుగ్గ వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు

తెలకపల్లి, ఫిబ్రవరి 13: మండలవలోని పెద్దపల్లిలో స్వయంభూగా వెలిసిన బుగ్గ వేంక టేశ్వరస్వామి బ్రహోత్సవాలు బుధవారం నుంచి ప్రారంభం కానున్నట్లు నిర్వాహణ కమిటీ సభ్యులు మంగళవారం ప్రకటనలో తెలిపారు. ఈనెల 14న స్వామి, అమ్మవారికి ఎదుర్కోళ్లు, 15న కల్యాణం, 16న రథోత్స వం, 17న తెప్పోత్సవం ఉంటుందన్నారు.

ఎక్సైజ్ సీఐ ఏడుకొండలుకు ఘనంగా వీడ్కోలు

నాగర్‌కర్నూల్, ఫిబ్రవరి 13: బదిలీపై వెళ్తున్న నాగర్‌కర్నూల్ ఎక్సైజ్ సీఐ ఏడుకొం డలును మంగళవారం ది మిషన్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని జెడ్పీ హైస్కూల్ గ్రౌండ్‌లో వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సద ర్భంగా సీఐ దంపతులను వాహనంపై ఊరే గించి ఘనంగా సన్మానించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ నల్లగొండ ప్రాం తానికి చెందిన ఏడుకొండలు ఆరేండ్ల క్రితం నాగర్‌కర్నూల్‌కు బదిలీపై వచ్చినప్పటి నుంచి ఎంతో మంది పేద విద్యార్థులకు ఉచితంగా కోచింగ్ ఇచ్చి ప్రభుత్వ ఉద్యోగాలు వచ్చేలా శిక్షణ ఇచ్చారన్నా రు. ఆయన బదిలీపై వెళ్లడం బాధాకరంగా ఉందన్నారు.

భక్తిశ్రద్ధలతో ఈదమ్మ బోనాలు

కొల్లాపూర్, ఫిబ్రవరి 13: పట్టణంలో కొలువుదీరిన ఈదమ్మ దేవి ఉత్సవాల్లో భాగంగా తొలి మంగళవారం బోనాలు వైభవంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా కొల్లాపూర్, వరిదేల గ్రామాల మహిళలు బోనా లతో డప్పు వాయిద్యాల మధ్య ఊరేగుతూ వచ్చి అమ్మవారికి నైవేద్యం సమ ర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. అనం తరం ఆలయ నిర్వాహకులు మాట్లాడుతూ అమ్మ వారి ఉత్స వాలు ఐదు మంగళవారాలు కొనసాగుతాయన్నారు. ఉత్సవాల్లో ప్రధాన ఘట్టమైన సిడే ఉత్సవం ఈనెల 20వ తేదీన వైభవంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. సిడే ఉత్సవానికి ఉమ్మడి జిల్లాలోని వివిధ ప్రాంతాలతో పాటు ఆంధ్రలోని కర్నూలు, నెల్లూరు జిల్లాల నుంచి భక్తులు తరలి వచ్చి అమ్మవారిని దర్శించుకొని మొక్కులు చెలించుకుంటారని తెలిపారు.

మొక్కులు చెల్లించేందుకుబో నంఎత్తినయువ తులు

భక్తిశ్రద్ధలతో చండీ హోమం

నాగర్‌కర్నూల్‌టౌన్, ఫిబ్రవరి 13 : పట్టణంలోని జ్ఞాన సరస్వతిదేవి ఆలయ వార్షిక బ్రహ్మో త్సవాల్లో భాగంగా మంగళవారం వేదపండితులు సురేశ్‌శర్మ ఆధ్వర్యంలో సామూహిక చండీ హోమం, నవగ్రహ సహిత దత్త హోమ నిర్వహించినట్లు ఆలయ ప్రధాన అర్చకుడు నవీన్‌కు మార్ తెలిపారు. బుధవారం వసంత పంచమిని పురస్కరించుకొని జ్ఞాన సరస్వతీ అమ్మవా రికి అభిషేకం నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ విశ్వ నాథం, ఈశ్వరయ్య, నారాయణరెడ్డి, ఇంధుమతి, ఈశ్వర్‌రెడ్డి, శివశంకర్, పాండురంగయ్య, భక్తులు పాల్గొన్నారు.

ప్రతి ఉద్యోగి ప్రజల మన్ననలు పొందాలి : ఆర్డీవో నాగరాజు

కొల్లాపూర్ రూరల్, ఫిబ్రవరి 13: ప్రతి ఉద్యోగి ఉద్యోగ ధర్మంలో ప్రజల మన్ననలను పొందాలని ఆర్డీవో నాగరాజు అన్నారు. మంగళవారం బదిలీపై వెళ్తుతున్న కోడేరు తాసీల్దార్ సైదులును ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో నాగరాజు, కొల్లాపూర్ తాసీల్దార్ శ్రీకాంత్, డీటీ విజలక్ష్మి, రెవెన్యూ సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ ప్రజలకు నిరంతరం అందుబాటులో మన బాధ్యతను పారదర్శ కంగా నిర్వర్తించాలన్నారు. కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

జాతీయస్థాయి అథ్లెటిక్స్‌కు గురుకుల విద్యార్థులు

కల్వకుర్తి, ఫిబ్రవరి 13 : జాతీయస్థాయి అథ్లెటిక్ పోటీలకు జయప్రకాశ్‌నగర్ సాం ఘిక సంక్షేమ గురుకుల విద్యార్థులు ఎంపి కయ్యారని ప్రిన్సిపాల్ దానం తెలిపారు. ప దో తరగతికి చెందిన అజయ్, సంతోష్, 9వ తరగతికి చెందిన మల్లేశ్, అనిల్‌కుమా ర్ ఈనెల 15 నుంచి 17 వరకు గుజరాత్ లోని నరేంద్రమోదీ స్టేడియంలో జాతీ య అథ్లెటిక్ స్థాయి క్రీడల్లో పాల్గొంటారని ఆయన చెప్పారు. ఎంపికైన విద్యార్థులను అధ్యాపకులు అభినందించారు.

మున్సిపల్ కమిషనర్ బదిలీ

కొల్లాపూర్, ఫిబ్రవరి 13: కొల్లాపూర్ మున్సిపల్ కమిషనర్ సొంటె రాజయ్య జడ్చర్లకు బదిలీ అయ్యారు. నల్గొండ జిల్లా దేవరకొండ మున్సిపల్ కమిషనర్ వెంకట య్య ఇక్కడికి రానున్నారు. బదిలీపై వె ళ్తున్న కమిషనర్ రాజయ్యను మంగళవా రం కార్యాలయ ఉద్యోగులు, సిబ్బంది ఘ నంగా సన్మానించారు.

సరోజినినాయుడు సేవలు చిరస్మరణీయం

కల్వకుర్తి, ఫిబ్రవరి 13 : పట్టణంలోని జెడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో మంగ శవారం క్లాస్‌మేట్ సంస్థ ఆధ్వర్యంలో సరో జినినాయడు జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. అనంతరం విజేత లకు బహుమతులు అందజేశారు. కార్యక్ర మంలో హెచ్ఎం నిర్మల, రాఘవేందర్, రమేశ్, శ్రీధర్, హరీశ్ పాల్గొన్నారు.

కార్మిక హక్కులను కాలరాస్తున్న ప్రభుత్వాలు

చారకొండ, ఫిబ్రవరి 13: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక హక్కులను కాలరాస్తు న్నాయని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బాలస్వామి అన్నారు. మంగ శవారం మండలంలోని జూపల్లిలో ఈనెల 16న తలపెట్టిన దేశవ్యాప్త కార్మికుల సమ్మెకు సంబంధించిన పోస్టర్లు విడుదల చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లా డుతూ కేంద్రంలో మోడీ ప్రభుత్వం ప్రవేటు, కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాస్తూ నియంతపాలన సాగిస్తున్నారని చెప్పారు. కార్యక్రమంలో నాయకులు వెంకటయ్య, బుచ్చిరాములు తదితరులు పాల్గొన్నారు.

బంద్‌ను జయప్రదం చేయాలి

తాడూరు, ఫిబ్రవరి 13 : కేంద్ర, ప్రభు త్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈ నెల 16న ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించనున్న దేశ వ్యాప్త బంద్‌ను విజ యవంతం చేయాలని కేవీపీఎస్ జిల్లా అ ధ్యక్షుడు కాశన్న పిలుపునిచ్చారు. మంగళ వారం మండల కేంద్రంలో బంద్‌కు సం బంధించిన వాల్‌పోస్టర్లను విడుదల చే శారు. కార్యక్రమంలో నాయకులు రాజు, జంగయ్య, బాలయ్య, కుర్మయ్య, నర్సమ్మ, ఎల్లయ్య, కాశమ్మ పాల్గొన్నారు.

సీఐకి సన్మానం

కల్వకుర్తి రూరల్, ఫిబ్రవరి 13 : పట్ట ణంలోని సీఐ నాగార్జునను మంగళవారం మాలమహానాడు నాయకులు సత్కరించా రు. ఈ సందర్భంగా సీఐను ఊర్కొండ ఎ స్సై వీరబాబులను శాలువాలతో సత్కరించి బొకే అందించారు.

ప్రైవేట్ పాఠశాలల తాలూకా అధ్యక్షుడి ఎంపిక

పెద్దకొత్తపల్లి, ఫిబ్రవరి 13: కొల్లాపూర్ తాలూకా ప్రైవేట్ పాఠశాలల అధ్యక్షుడిగా మండల కేంద్రానికి చెందిన లిటిల్ బర్డ్స్ కరస్పాండెంట్ రఘుపతిరెడ్డి ఎంపికయ్యా రు. ఈ సందర్భంగా మంగళవారం ఆయ నను కల్వకోలు ప్రైవేట్ పాఠశాల ప్రిన్సిపాల శేఖర్ అభినందించి సన్మానించారు.

గిరిజన నాయకుల సన్మానం

కొల్లాపూర్, ఫిబ్రవరి 13: ఐటీడీఏ మ న్ననూర్ ప్రాజెక్టు అధికారిగా బాధ్యతలు చే పట్టిన జిల్లా అటవీశాఖ అధికారి (డీఎఫ్ వో) రోహిత్ గోపీడిని మంగళవారం మన్న నూర్‌లో కొల్లాపూర్